క్లుప్తంగా

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



సైన్స్ కళారూపాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

సింథియా: జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రమణికుమారి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు సైన్స్‌పై క్విజ్, ఉపాధ్యాయుల ఉపన్యాసాలు ఆలోచింపజేశాయి. ముందుగా పాఠశాల ఆవరణలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రమణికుమారి మాట్లాడుతూ దేశాభివృద్ధి సైన్స్‌పై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు ప్రభుత్వం నిధులు సమకూర్చుతుందన్నారు.

వృద్ధుడికి ఆశ్రయం



వృద్ధుడిని ఆశ్రమానికి తీసుకొచ్చిన మమత

విశాఖ విద్య: జ్ఞానాపురం జూబ్లీ స్కూల్ దగ్గర ఫుట్ పాత్ మీద నడవలేని పరిస్థితిలో ఉన్న వృద్ధుడికి బుచ్చిరాజుపాలెంలోని జీవీఎంసీలో షెల్టర్‌లో బుధవారం ఆశ్రయం కల్పించారు. ఫుట్ పాత్‌పై పడి ఉన్న వృద్ధుడిని షెల్టర్ మేనేజర్ ఎల్లేటి మమత షెల్టర్‌కు తీసుకొచ్చారు. అతని పేరు వరహాలు రాము అని, తనది శ్రీకాకుళం దగ్గర బిత్తిరి అనే గ్రామం అని చెబుతున్నాడు. ఎవరో యాక్సిడెంట్ చేసి జ్ఞానపురం ఫుట్ పాత్ మీద వదిలి వెళ్లిపోయారని తెలపడంతో కుటుంబ సభ్యుల చెంతకు చేర్చే వరకు అతనికి జీవీఎంసీ షెల్టర్‌లో ఆశ్రయం కల్పించనున్నట్లు మమత తెలిపారు.

సీనియర్ టైలర్స్‌కు సత్కారం



సీనియర్ టైలర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతానికి శ్రీ వినాయక భువనేశ్వరి టైలరింగ్ కో– ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీహరిపురంలోని టైలర్స్ సంఘం కార్యాలయంలో బుధవారం టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్ష,కార్యదర్శులు మీసాల రామారావు,కర్రి రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం దర్జీ బతుకులు దర్జాగా లేవన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యలపై స్పందించి తమ జీవనంలో ఇబ్బందికర పరిస్థితులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా పలువురు సీనియర్ టైలర్స్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ సాపే రాజేశ్వరరావు, కోశాధికారి దొడ్డి రాజు, సుంకర సంజీవ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల నిరసన

సింథియా: ప్రభుత్వం సంక్షేమ బోర్డు నుంచి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో జీవీఎంసీ 62వ వార్డు త్రినాథపురం, 63వ వార్డు క్రాంతినగర్, చింతల్లోవ ప్రాంతాల్లో భవన నిర్మాణ కార్మికులు బుధవారం నిరసన కాచేపట్టారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షుడు కె.పెంటారావు, మల్కాపురం జోన్ ప్రధాన కార్యదర్శి ఎం.ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో తమ నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గోపాల్, మురళీ, సురేష్, నీలయ్య, ఆనందరావు, హరి, రాజు, రామారావు, సింహచలం, గణేష్ అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష.. పేదలకు భరోసా

- 61వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన
- 230 మందికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ

పేద ప్రజలకు వైద్యం చేరువ చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. శివారు ప్రాంతాల వారికి ఆరోగ్య భరోసా కల్పిస్తోంది. ఇంటికి చేరువలోనే వైద్యం అందడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వైద్యం కోసం అప్పులు చేయాల్సిన బాధలు తప్పాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోగి అనారోగ్య సమస్యను బట్టి వారికి ఉచితంగా ఆరోగ్యశ్రీ కింద ఆస్పత్రుల్లో శస్త్రచికిత్స చేయించి పేదల పాలిట పెన్నిధిగా సీఎం జగన్ నిలుస్తున్నారు.

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం మరిడిమాంబ కల్యాణ మండపం వద్ద గాంధీజీవీధి సచివాలయం (1086344)పరిధి ప్రజల కోసం బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆర్థో,జనరల్ సర్జన్,కంటి వైద్య నిపుణులు,గైనిక్ వైద్య నిపుణులు వైద్య సేవలందించారు. శిబిరానికి వచ్చిన వారు ఇబ్బందులు పడకుండా సచివాలయ సిబ్బంది, నాయకులు ఏర్పాట్లు చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ నుంచి సమస్య ఆధారంగా ఆయా వైద్యుడి వద్దకు రోగులను తీసుకెళ్లారు. ఇలా మొత్తం 230 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. మల్కాపురం యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాన్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మంచి స్పందన లభించిందన్నారు. వైద్య నిపుణులు శ్రీనివాసరావు (ఆర్థో),కిరణ్‌కుమార్ (జనరల్ సర్జన్),సూర్యనారాయణ (కంటి వైద్య నిపుణులు)వైద్య సేవలు అందించారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు జీ.వి.ఎస్.ఎన్.రాజు (కేబుల్ వాసు),దాడి సత్యనారాయణ,చట్టి నూకరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మహిళ అనారోగ్య సమస్యను తెలుసుకుంటున్న వైద్య నిపుణులు

దేవుడు మాదిరిగా..



మాలాంటి నిరుపేదలు అధిక డబ్బులు పెట్టి కార్పొరేటర్ ఆస్పత్రుల్లో వైద్యం పొందలేక ఇబ్బంది పడేవారం. మా లాంటి వారి కోసం జగన్ ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయం. ఇంటికి చెంతనే ఏర్పాటు చేసి ఆరోగ్యపరంగా ఆదుకుంటున్న ఈ ప్రభుత్వానికి ఏమి ఇచ్చి రుణం తీర్చుకోగలం.

– లక్ష్మమమ్మ, సాయిబుల వీధి,మల్కాపురం,

మంచి వైద్యం అందించారు



పొట్టలో అనారోగ్య సమస్య తలెత్తడంతో కొంత కాలంగా బాధ పడుతున్నాను. వేల రూపాయలు ఖర్చు చేసి ఇంకా వైద్య నిపుణుల వద్దకు వెళ్లలేక ఇంటి వద్దే బాధపడేదానిని. కానీ నేడు ఇలాంటి శిబిరం ద్వారా నా అనారోగ్య సమస్యకు వైద్యులు చెక్ పొట్టారు. మంచి వైద్యం అందించి,మందులతో నయం చేస్తామని చెప్పారు.

– నర్సయమ్మ, జాలరివీధి, మల్కాపురం

చాలా సంతోషంగా ఉంది



మా ఇంటికి చెంతనే పలువురు వైద్య నిపుణులు వచ్చి ఉచితంగా వైద్య సేవలు అందిస్తుండడం చాలా సంతోషంగా ఉంది.మాలాంటి పేద వారికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో భరోసా కల్పిస్తాయి. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు.

– సీహెచ్.రమణమ్మ, గాంధీజీవీధి, మల్కాపురం

మర్యాదపూర్వక కలయిక



సీఐ సన్యాసినాయుడును సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మల్కాపురం: మల్కాపురం సీఐ ఎన్.సన్యాసినాయుడును పారిశ్రామిక ప్రాంతానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ నాయకులు ఉద్దా భాస్కరరావు,పెద్దిరెడ్ల నానాజీ తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆకతాయిల ఆగడాలు రాత్రి సమయంలో పెరిగాయని ,అటువంటి వారిపై కఠినంగా కోరారు.

క్రాఫ్ట్ బజార్ ప్రారంభం

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు సుబ్రహ్మణ్యస్వామి ఆలయం పక్కన ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ బజార్‌ను డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ బుధవారం ప్రారంభించారు. చేనేత వస్తువులు, హస్తకళల ప్రదర్శన శాలలో ఉత్పత్తి ధరలకే వస్తువులు విక్రయిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్. కృష్ణ, సింహాచలం ట్రస్టు బోర్డు సభ్యుడు గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

సందడిగా టిడ్కో గృహ ప్రవేశాలు

సభా వేదికను పరిశీలించిన నేతలు



ములగాడ టిడ్కో ఇళ్ల వద్ద సభా స్థలాన్ని పరిశీలిస్తున్న పార్టీ నాయకులు



పద్మనాభనగర్ టిడ్కో గృహ సముదాయాన్ని పరిశీలిస్తున్న బెహరా భాస్కరరావు

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు ములగాడ విలేజ్ వద్ద నిర్మించిన టిడ్కో గృహ సముదాయాన్ని బుధవారం వైఎస్సార్‌సీపీ వార్డు నాయకులు పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో వచ్చే నెల 2వ తేదీన లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను పంపిణీ చేయనున్నారు.

ఈ సందర్భంగా నిర్వహించనున్న సభకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. సందడిగా గృహ ప్రవేశాలు చేయనున్నట్టు నాయకులు తెలిపారు. ఇళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు, సోమునాయుడు, మహిళ నాయకురాలు వెంకటరమణి తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభనగర్‌లో..

గోపాలపట్నం: జీవిఎంసి 92వ వార్డు పద్మనాభనగర్‌లో టిడ్కో గృహ సముదాయాన్ని జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు సదర్శించారు. నిర్మాణాలు ఎంతవరకు వచ్చాయో వివరాలు సేకరించారు. ఇక్కడి సదుపాయాలపై ఆరా తీశారు. ఆయనతో పాటు హౌసింగ్ డీఈ ఉమా మహేశ్వరి, ఏఈ సత్యనారాయణ పాల్గొన్నారు. మార్చి రెండో తేదీన సామూహిక గృహ ప్రవేశాలు చేయనున్నట్టు తెలిపారు. మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, కంపర సత్తిబాబు, సాలాపు మారయ్య, కంపర కోటేశ్వరరావు, నీలాపు శ్రీనివాసరెడ్డి, బండారు శ్రీనివాసరావు, కంపర సత్తిబాబు, కొంతిన నాగరాజు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 137 మంది ఎంపిక

కంచరపాలెం: స్థానిక జిల్లా ఉపాధి కార్యాలయంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రెనింగ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించిదని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారులు సిహెచ్.సుబ్బిరెడ్డి(క్లరికల్) శాంతి(టెక్నికల్) తెలిపారు. సుమారు 10 ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల్లో 620 ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన ఇంటర్వ్యూల్లో 380 మంది అభ్యర్థులు హాజరు కాగా.. 137 మంది ఎంపికైనట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన వారికి సుబ్బిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. నిరుద్యోగ యువతకు పలు కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఆయన అన్నారు.

మూఢనమ్మకాలతో అభివృద్ధికి విఘాతం

మల్కాపురం: మూఢనమ్మకాలను విడనాడి శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో సైన్స్ డే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సైన్స్ ద్వారా జీవితాల్లో వచ్చే మార్పును ఆమె వివరించారు.

శాస్త్రీయ దృక్పథం అవసరం

ఎంఈవో దివాకర్

విశాఖ విద్య: విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని గోపాలపట్నం మండల విద్యాశాఖాధికారి డి. దివాకర్ అన్నారు. జీవీఎంసీ 52వ వార్డు ఎన్ఏడీ కూడలిలోని శ్రీ చైతన్య స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. స్కూల్ ప్రిన్సిపాల్ జె.మహేష్ మాట్లాడుతూ మానవాళి జీవనశైలిలో పెను మార్పులు రావడానికి కారణం ఎంతోమంది శాస్త్రవేత్తల కృషి ఫలితమే అన్నారు. సి.వి రామన్ గొప్పతనాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను సందర్శించారు. కార్యక్రమంలో డీన్ సురేష్, ప్రైమరీ ఇన్‌చార్జి బి.సోనియా తదితరులు పాల్గొన్నారు.



ప్రాజెక్టులను తిలకిస్తున్న ఎంఈవో దివాకర్

సంక్షేమ సారథులు వలంటీర్లు

సింథియా: ప్రభుత్వానికి–ప్రజలకు మధ్య సారథులు వలంటీర్లేనని.. 25 రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక భూమిక పోషిస్తున్నారని 63వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిలక రామ్మోహనరెడ్డి అన్నారు. జీవీఎంసీ 63వ వార్డు కాకరలోవ సామాజిక భవనం వద్ద బుధవారం వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పిలక రామ్మోహనరెడ్డి, వార్డు అధ్యక్షుడు సోమాదుల సురేష్ వలంటీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహనరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడూలేని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసే ప్రతి మంచి పని, ప్రతి సంక్షేమం వలంటీర్ల ద్వారానే జరుగుతుందన్నారు. తులసి మొక్క లాంటి వ్యవస్థపై ప్రతిపక్షాలు బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. కులమతాలకు అతీతంగా కేవలం ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో పని చేస్తున్న వలంటీర్లకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.



వలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్న 63వ వార్డు నాయకులు, వాలంటీర్లు

విజ్ఞానం వికసించేలా..



ఆర్పీ పేట హైస్కూల్‌లో సి.వి.రామన్‌కు నివాళుర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఈస్టర్న్ నేవల్ కమాండ్ నెల్సన్ డిసౌజా, అబ్రహం వర్గీస్



విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలు

ఘనంగా సైన్స్ డే వేడుకలు



నరవ ఇంజినీరింగ్ కళాశాలలో వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న కళాశాల చైర్మన్ సత్యనారాయణ



ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు



వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న హెచ్ఎం హెప్సిబా



ప్రదర్శనను తిలకిస్తున్న విదార్థులు

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు కంచరపాలెం రామ్మూర్తిపంతులుపేట ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు తమలో దాగిన సృజనని వెలికితీసేలా ఎన్నో ప్రయోగాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కె.సత్యనారాయణ, సిహెచ్. చంద్రశేఖర్, పెద్దాడ వెంకటేశ్వరరావు, బి.పరమేశ్వరరావు, అల్లం వెంకటరమణ, ఆదిశేషగిరి, గంట్యాడ ఆనంద్, శిరీష, ఉమాసత్యవేణి, సునీత, కనకరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్‌టీఎల్‌లో..

గోపాలపట్నం: జాతీయ సైన్స్‌డేను బుధవారం ఎన్ఎస్‌టీఎల్ మానసి ఆడిటోరియంలో నిర్వహించారు. భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి పొందిన సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈస్టర్న్ నేవల్ కమాండ్ నెల్సన్ డిసౌజా అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ సముద్ర భద్రతలో ఈస్టన్ నేవల్ కీలక పాత్ర పోసిస్తుందన్నారు. టార్పిడోల అభివృద్ధిలో స్వదేశీ సాంకేతికత అందిస్తున్న డీఆర్‌డీవో, ఎన్ఎస్టీఎల్‌ను అభినందించారు. సురక్షితమైన నౌకలు, జలాంతర్గాముల అభివృద్ధికి ఎన్ఎస్టీఎల్ మెరుగైన టెక్నాలజీ అందిస్తుందని చెప్పారు. ఎన్ఎస్టీఎల్ డైరెక్టర్ అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్యబట్టా నుంచి ప్రసిద్ధ భారతీయ శాస్త్రవేత్తలు గురించి సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌టీఎల్ రామ్‌నాథ్ సెకండరీ స్కూల్‌లో విద్యార్థులకు క్విజ్, పెయింటింగ్, పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మల్కాపురం పాఠశాలలో.

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురంజీవీఎంసీ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు సోలార్ ప్లాంట్, సముద్రపు నీటిని తాగునీరుగా మార్చే యంత్ర నమూనాలు ఆకట్టుకున్నాయి. హెచ్ఎం రమణికుమారి ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలు అందించారు.

గోపాలపట్నం: విద్యార్థులు తమ మేధస్సుతో ఔరా అనిపించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు పలు అంశాలపై ప్రదర్శించిన నమూనాలు ఆలోచింపజేశాయి. మధురానగర్ జీవీఎంసీ హైస్కూల్‌లో విద్యార్థుల ఏర్పాటు చేసిన నమూనాలు, పేపర్ ప్రజెంటేషన్ అద్భుతంగా ఉన్నాయి.

- గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు ఎస్తేర్ హెప్సిబా, వేనుగోపాల్ ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందించారు.
- నరవ విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన సైన్స్ డే కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ సత్యనారాయణ ప్రారంభించారు. తొలుత ప్రముఖ శాస్త్రవేత్త సీవిరామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సైన్స్ ఎక్స్‌పోను నరవ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు, నరవ గురుకుల పాఠశాల విద్యార్థులు సందర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు శ్రీధర్ పట్నాయక్, వి. ప్రసాద్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

కార్మికుల హక్కుల సాధనకు కృషి



ఎన్ఏడీ మెయిన్ గేటు వద్ద నూతన కార్యవర్గంతో యూనియన్ నాయకులు

గోపాలపట్నం: కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నామని నేవల్ ఆర్మమెంట్ సివిలియన్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సాలాపు మారయ్య అన్నారు. ఎన్ఎస్‌టీఎల్ గేటు వద్ద బుధవారం యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ పరిరక్షణ, కార్మికుల శ్రేయస్సు కోసం యూనియన్ పని చేస్తోందన్నారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని, హౌస్ బిల్డింగ్ సొసైటీ మెంబర్లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక వర్గాన్ని దెబ్బకొట్టేందుకే ప్రైవేటీకరణ

కూర్మన్నపాలెం: కార్మిక వర్గాన్ని దెబ్బకొట్టాలనే ఆలోచనతోనే ప్రైవేటీకరణ అంశాన్ని తెరమీదకు తెచ్చారని, ఉక్కు ఉత్పత్తిని నిలిపివేసి, ప్లాంట్‌ను నిర్వీర్యం చేయడమే కాక సంస్థను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ఆరోపించారు. కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న 1,112వ రోజు ఉక్కు రిలే నిరాహార దీక్షలో సంస్థలోని వివిధ విభా గాలు కార్మికులు, ఉక్కు నిర్వాసితులు పాల్గొని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశా రు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం రాగానే మినిమం పెన్షన్ ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వకుండా మోసం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రైవేటీకరణను ఆపాలని, ప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగించాలని కోరారు. ఉక్కు నిర్వాసితులకు శాశ్వత ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తన తీరును మార్చుకుని స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

3న కేటీబీ కళా క్షేత్రం ప్రారంభం

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు కాకానినగర్‌లో నూతనంగా నిర్మించిన కేటీబీ కళాక్షేత్రం రెండో అంతస్తు మార్చి 3న ప్రారంభించనున్నట్లు కేటీబీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బత్తుల చిరంజీవి, సెక్రటరీ భాస్కరావు తెలిపారు. కాపు, తెలగ, బలిజ కులస్తుల అవసరాలకు అనుగుణంగా కళా క్షేత్రం నిర్మించినట్లు తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. నేవల్ డాక్‌యార్డ్ కాపునాడు, కేటీబీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.